
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం... ప్రజల కోసం
సిద్దిపేట
శుక్రవారం | 13 | మార్చి | 2026 | పేజీలు : 5

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ ను విస్తృతంగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్ కె .హైమావతి

5 లో






# ఆత్మవిశ్వాసంతో రాస్తే విజయం మీ సొంతం


పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

సిద్దిపేట, మార్చి 12 (ప్రజాజ్యోతి): విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే కీలకమైన దశ పదవ తరగతి. సంవత్సరం పొడవునా కష్టపడి చదివిన విద్యార్థుల ప్రతిభను నిరూపించుకునే సమయం దగ్గరపడింది. ఆత్మవిశ్వాసంతో, ధైర్యంగా పరీక్షలు రాస్తే తప్పకుండా విజయాన్ని సాధించవచ్చని విద్యావేత్తలు సూచిస్తున్నారు. జిల్లాలోని పదవ తరగతి విద్యార్థులందరికీ ప్రజాజ్యోతి తెలుగు దినపత్రిక తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వేలాది మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానుండగా, పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా విద్యాశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది.రాష్ట్రంలో విద్యా రంగంలో సిద్దిపేట జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు పలుమార్లు విద్యార్థులు,

మిగతా 2లో..

## పదవ తరగతి పరీక్షలకు తగిన బందోబస్తు

పోలీస్ కమిషనర్ ఎస్. రశ్మీ పెరుమాళ్



3 లో

## గ్రామాభివృద్ధిలో ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో కీలకం

### ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై అవగాహన

సిద్ధిపేట , మార్చి 12 ,(ప్రజాజ్యోతి) : గ్రామాభివృద్ధిలో ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. సిద్దిపేట కేంద్రంలోని రెడ్డి సంక్షేమ సంఘ భవనంలో గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణపై మున్సిపల్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, వివిధ శాఖల

మిగతా 2లో..



## మార్చి 28న సిద్దిపేటలో
# జాతీయ లోక్ అదాలత్



సిద్ధిపేట, మార్చి 12 , (ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 28న సిద్దిపేట కోర్టు భవనంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించను న్నట్లు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి , జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్పర్సన్ కే. సాయి రమ దేవి తెలిపారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో క్రిమినల్, సివిల్, ఎక్సైజ్, చెక్ బౌన్స్ , మోటార్ వాహన ప్రమాదాలకు సంబంధించిన మాక్ట్ కేసులు పెద్ద సంఖ్యలో పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. మార్చి 28న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్లో క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ కేసులు, ని ఆక్ట్ కేసులు , మోటార్ వాహనాల కేసులను పరస్పర రాజీ ద్వారా త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. క్షణికావేశంలో జరిగిన తప్పుల వల్ల సంవత్సరాలుగా కోర్టుల చుట్టూ తిరుగుతున్న కేసులను లోక్ అదాలత్ ద్వారా ఒకేసారి పరిష్కరించుకోవడం ద్వారా సమయం, ధనం రెండూ ఆదా అవుతాయని తెలిపారు. న్యాయవాదులు, పోలీసులు సంబంధిత పార్టీలకు లోక్ అదాలత్ ప్రాముఖ్యతను వివరించి, ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ ద్వారా పరిష్కారమయ్యేలా సహకరించాలని ఆమె కోరారు.

## గ్రామాభివృద్ధిలో ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో కీలకం



మొదటి పేజీ తరువాయి..

అధికారులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి పంపిన వీడియో సందేశాన్ని ప్రాజెక్టర్ ద్వారా ప్రదర్శిం చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకట య్య, దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులకు పూర్తి అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో విద్య, వైద్యం, పారిశుధ్యం తదితర రంగాల్లో కూడా అనేక అవగాహన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజా సేవనే పరమ ధ్యేయంగా భావించి సమాజాన్ని దేవాల యంగా గుర్తించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయా లని సూచించారు. ముఖ్యంగా కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఈ అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమాన్ని దశల వారీగా అమలు చేస్తున్నామని తెలిపారు. పరిశుభ్రత, ఆరోగ్యం, రోడ్డు భద్రత, రైతు సంక్షేమం, విద్య, యువజన క్రీడలు, మహిళల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిం చనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని, ప్లాస్టిక్ నిషేధం, స్టీల్ బ్యాంక్ ఏర్పాటు, సోలార్ వినియోగం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, వ్యవసాయం, పట్టణాభివృద్ధి, పౌరస రఫరాలు, రోడ్డు భద్రత, డ్రగ్స్ నిర్మూలన, శాంతి భద్రతలు, విద్యుత్, పర్యావరణం, ఇందిరమ్మ గృహాలు వంటి అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రాజెక్టర్ ద్వారా వివరమైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి దశరథ్, జిల్లా అటవీ శాఖ అధికారి పద్మజా రాణి, అదనపు డీసీపీ కుషాల్కర్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య, మున్సిపల్ కమిషనర్లు,వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఆత్మవిశ్వాసంతో రాస్తే విజయం మీ సొంతం

మొదటి పేజీ తరువాయి..

వారి తల్లిదండ్రులతో సమావేశమై ఆత్మవిశ్వాసాన్ని నింపారు. పరీక్షలపై భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. అంతేకాకుండా విద్యార్థులకు ప్రత్యేకంగా ఉత్తరాలు రాసి వారికి స్ఫూర్తినిచ్చారు. ఆయన సందేశం విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని కలిగించింది.ప్రతి సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్న సిద్దిపేట జిల్లా ఈసారి కూడా అగ్రస్థానంలో నిలవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకోసం ఉపాధ్యాయులు, మండల విద్యాధికారులతో సమావేశాలు నిర్వహించి విద్యార్థుల ప్రగతిపై చర్చించారు. పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేశారు. అదనంగా, విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు పాఠశాలల్లో ప్రత్యేక రివిజన్ క్లాసులు నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థులకు స్నాక్స్ కూడా అందజేసి వారిలో ఉత్సాహాన్ని పెంచారు. ఉపాధ్యాయులు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ, వారికి ధైర్యం చెప్పి పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనేలా ప్రోత్సహించారు.

### జిల్లాలో 15,337 మంది విద్యార్థులు
### జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి

జిల్లాలోని 382 పాఠశాలలకు చెందిన మొత్తం 15,337 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందులో 13,554 మంది రెగ్యులర్, 1,762 మంది వొకేషనల్, 21 మంది ప్రైవేట్ విద్యార్థులు ఉన్నారు. జిల్లాలో 82 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, సప్లిమెంటరీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఒక కేంద్రాన్ని కేటాయించడం జరిగింది. పరీక్షల నిర్వహణకు 24 స్టోరేజ్ పాయింట్లు, 8 కస్టోడియన్లు, 7 రూట్ ఆఫీసర్లు, 7 అదనపు రూట్ ఆఫీసర్లు, 82 చీఫ్ సూపరింటెండెంట్లు, 82 డిపార్ట్మెంటల్ ఆఫీసర్లతో పాటు 898 మంది ఇన్విజిలేటర్లను నియమించడం జరిగింది. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు కనీసం 30 నిమిషాల ముందే చేరుకోవాలని, ప్రభుత్వం అదనంగా 5 నిమిషాల గ్రేస్ టైమ్ ఇచ్చినప్పటికీ సమయానికి రావాలి. పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహించబడతాయి.
పదవ తరగతి పరీక్షలకు తగిన బందోబస్తు

### పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్

పదవ విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాసేలా అన్ని పోలీస్ స్టేషన్ల ద్వారా తగిన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. సిద్దిపేట జిల్లాలో జరుగుతున్న పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కమిషనర్ ఎ 163 బి ఎన్ ఎస్ ఎస్ –2023 సెక్షన్ అమలు చేస్తున్నాం .జిల్లాలోని 82 పరీక్షా కేంద్రాల చుట్టూ 500 మీటర్ల పరిధిలో ఐదుగురు , అంతకంటే ఎక్కువ మంది గుమికూడటాన్ని నిషేధం. ఈ ఆంక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు పరీక్షలు జరిగే రోజుల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అమలులో ఉంటాయి. పరీక్షా కేంద్రాల సమీపంలో కర్రలు, రాళ్లు, ఆయుధాలు వంటి ప్రమాదకర వస్తువులు కలిగి ఉండటం, పరీక్షలకు సంబంధించిన నిషేధిత పత్రాలు తీసుకెళ్లడం నేరం. పరీక్షల సమయంలో కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లు తప్పనిసరిగా మూసివేయాలి.విధుల్లో ఉన్న పోలీసులు, సైనిక సిబ్బంది, విద్యాశాఖ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ,అంత్యక్రియల ఊరేగింపులకు ఈ ఆంక్షల నుంచి మినహాయింపు ఉంటుంది.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే బడుగు బలహీనవర్గాల అభివృద్ధి



### గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి

ములుగు,మార్చ్ 12 (ప్రజా జ్యోతి) కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే బడుగు బలహీన వర్గాలు అభివృద్ధికి నోచుకుంటారని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు.గురువారం మండల పరిధిలోని క్షీరా సాగర్ గ్రామంలో కొత్త నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లును వంటిమామిడి మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు విజయమోహన్,సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షుడు కొన్యాల బాల్రెడ్డి,గృహ యజమానితో కలిసి నూతన గృహ ప్రవేశం చేశారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి 20 లక్షల రూపాయలు మంజూరు కాగా కొబ్బరికాయ కొట్టిభూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన సంతోషంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలుపరుస్తూ వారి కళ్ళల్లో ఆనందాన్ని చూస్తున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ప్రభాకర్,మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్,నరసింహారెడ్డి, ముత్యం రెడ్డి,శ్రీధర్ రెడ్డి,ఉప సర్పంచ్ పరుశురాం, ఏకాంబరెడ్డి,నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# బీజేపీ మీడియా పానలిస్టుగా బొంగోని



సిద్దిపేట, మార్చి 12 (ప్రజాజ్యోతి): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర బీజేపీ రాష్ట్ర మీడియా పానలిస్టుగా డా.బొంగోని సురేష్ గౌడ్ నియమితులయ్యారు. పార్టీ పట్ల అంకిత భావంతో పని చేస్తున్న సురేష్ గౌడ్ గా యంలో యువజన మో ర్చా అధ్యక్షులుగా పని చేశారు. ఇటీవల జరిగిన మునిసిపల్ ఎన్నికల్లోనూ తనదైన శైలిలో పార్టీ కోసం పని చేసి పెద్దల మన్ననలు పొందారు. పార్టీలో అత్యంత క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నందుకు గాను రాష్ట్ర పార్టీ సురేష్ గౌడ్ ను మీడియా పానలిస్టు గా నియమించారు. ఈ సందర్భంగా సురేష్ గౌడ్ మాట్లాడుతూ పానలిస్టు గా అవకాశం లభించటం ఎంతో ఆనందంగా ఉందని, గౌరవంగా భావిస్తున్నానన్నారు. నమ్మకంతో బాధ్యతను అప్పగించి న పార్టీ రాష్ట్ర నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా నన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న ఈ సమయంలో, పార్టీ సిద్ధాంతాలను మరియు కేంద్ర ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాలను ప్రజలకు మీడియా ద్వారా మరింత సమర్థవంతంగా చేరవేయడానికి నా వంతు కృషి చేస్తానన్నారు. పార్టీ బలోపేతం కోసం, ప్రజల సమస్యలను సమాజం ముందుకు తీసుకురావడంలో మరియు పార్టీ విధానాలను ప్రజలకు వివరించడంలో నా బాధ్యతలను నిజాయితీగా నిర్వహిస్తానన్నారు.అవకాశం ఇచ్చిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పార్టీ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తానన్నారు.

## జలప్రదాతకు పాలాభిషేకం



చిన్నకోడూరు , మార్చి 12 , (ప్రజాజ్యోతి ): కాల్వ పనులు పెండింగ్లో ఉండటంతో రైతుల ఇబ్బందులను గుర్తించి సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు స్పందించి స్వంత ఖర్చుతో యంత్రాలు ఏర్పాటు చేసి కాలువ లను త్రవ్వించి పంట పొలాలకు నీరు అందించడం పట్ల చిన్నకోడూరు మండలం గంగాపూర్ గ్రామ శివారులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు చిత్రపటాలకు గ్రామస్తులు గురువారం పాలాభిషేకం నిర్వహించారు.గుర్రాల గొంది, గంగాపూర్ గ్రామాల రైతులకు సాగునీరు అందించడంలో హరీష్ రావు చేసిన సహాయానికి కృతజ్ఞతగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచులు భవాని, వేణు యాదవ్, స్వప్న హరీష్ మాట్లాడుతూ కాల్వ పనులు పెండింగ్లో ఉండటంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. హరీష్ రావు దీనిపై దృష్టి సారించి స్వంత ఖర్చుతో యంత్రాలు ఏర్పాటు చేసి కాలువలను త్రవ్వించి పంట పొలాలకు నీరు అందించేలా చేశారని తెలిపారు.సుమారు రెండు లక్షల రూపాయలు ఖర్చు చేసి రైతులకు సాగునీరు అందించిన హరీష్ రావుకు గ్రామస్తులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాల్వ పనులు పూర్తిచేయడంలో విఫలమైందని, వచ్చే యాసంగి నాటికి పెండింగ్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామగౌడ్తో పాటు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలి



### ఎన్హెచ్ఎం లకు కు సరిపడా నిధులు కేటాయించాలి
### 6 నెలల పిఆర్సి వెంటనే విడుదల చేయాలి
### ఎమ్మెల్యే పిఏకు వినతి పత్రం అందజేత

దుబ్బాక ప్రతినిధి , మార్చి 12 (ప్రజా జ్యోతి): ఆశ వర్కర్ లు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలో జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో వాటిని దుబ్బాక ఎమ్మెల్యే మాట్లాడి తక్షణమే వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలని సిఐటియు అనుబంధ సంస్థ ఆశా వర్కర్స్ జిల్లా కోశాధికారి సిహెచ్ భాగ్యలక్ష్మి అన్నారు. గురువారం రోజున దుబ్బాక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పీఏ జనార్ధన్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాల నుండి పేద బడుగు బలహీన ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారనీ,వీరంతా మహిళలు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే అత్యధికులున్నారని తెలిపారు.నేటికి మాకు ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కనీసం గ్యారెంటీ ఫిక్స్డ్ వేతనం కూడా ఇప్పటివరకు నిర్ణయం చేయలేదన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని,ఉద్యోగ భద్రత కల్పిస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటిం ది అయినా నేటికి వేతనాలు పెంచలేదు.50 లక్షల ఇన్సూరెన్స్,50వేల మట్టి ఖర్చులు,రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర హామీలు ఇచ్చినా,ఇంకా అమలు చేయటం లేదనీ విమర్శించారు.పి.ఆర్.సి. ఎరియర్స్,లెప్రసీ,పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీ డబ్బులు సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉంటున్నాయనీ, వీటికి తోడు పారితోషికాలు కూడా ప్రతి నెలా రావటం లేదనీ అన్నారు. దీంతో ఆశా వర్కర్లు అనేక ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఆశా వర్కర్లకు రూ.18,000/-ల ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలనీ,జనవరి,ఫిబ్రవరి రెండు నెలల పారితోషికాలు వెంటనే చెల్లించాలనీ డిమాండ్ చేశారు.ఆశాలకు కేంద్ర ప్రభుత్వం పెంచిన రూ.1500/-ల పారితోషికాలను వెంటనే అమలు చేసి 2021 జూలై నుండి డిసెంబర్ వరకు 6 నెలల పి.ఆర్.సి. ఎరియర్స్ వెంటనే చెల్లించాలన్నారు.ఈ సమస్యల పరిష్కారం కొరకు అసెంబ్లీ సమావేశాలలో స్థానిక ఎమ్మెల్యే చర్చించాలని ప్రభుత్వం కూడా పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు శ్యామల,సంతోషి,శారద, స్వరూప, చంద్రకళ, నాగారాణి, లత, సుజాత, లక్ష్మి,భారతమ్మ, మణెమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సమస్యపై స్పందించిన వంగ రాజేశ్వర్ రెడ్డి

సిద్దిపేట రూరల్, మార్చి 12, (ప్రజాజ్యోతి): సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామ రైతులు తమ పంట పొలాలకు సాగునీరు అందేలా వెంకయ్యచెరువును నింపాలని కోరుతూ వంగ రాజేశ్వర్ రెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేశారు. రంగనాయకసాగర్ ఎడమ కాలువ తమ పొలాల గుండా సుమారు 10 కిలోమీటర్లు ప్రవహిస్తున్నప్పటికీ ప్రయోజనం లేకపోవడం, మల్లన్నసాగర్ ఆర్3 కాలువ పనులు మధ్యలోనే ఆగిపోవడం వల్ల సాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు తెలిపారు. రైతుల సమస్యలను విన్న వంగ రాజేశ్వర్ రెడ్డి వెంటనే ఇరిగేషన్ అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల సమస్యల పరిష్కారంలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని ఆయన అన్నారు. అవసరమైతే రైతులకు వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం కూడా అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఒగ్గు రాజేష్, ఆలయ కమిటీ చైర్మన్ పుల్లూరి కనకయ్య, దేశెట్టి తిరుపతి, వార్డు సభ్యులు యోగి, వైనాష్ యాదవ్, కుంచం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షలకు తగిన బందోబస్తు
### పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్

సిద్ధిపేట రూరల్ , మార్చి 12 , (ప్రజాజ్యోతి ): పదవ విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాసేలా అన్ని పోలీస్ స్టేషన్ల ద్వారా తగిన బం దోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్ తెలిపారు. సిద్దిపేట జిల్లాలో జరుగుతున్న పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కమిషనర్ ఎ 163 బి ఎన్ ఎస్ ఎస్ –2023 సెక్షన్ కింద ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లాలోని 82 పరీక్షా కేంద్రాల చుట్టూ 500 మీటర్ల పరిధిలో ఐదుగురు , అంతకంటే ఎక్కువ మంది గుమికూడటాన్ని నిషేధించారు. ఈ ఆంక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు పరీక్షలు జరిగే రోజుల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 3 గం టల వరకు అమలులో ఉంటాయని తెలిపారు .పరీక్షా కేంద్రాల సమీపంలో కర్రలు, రాళ్లు, ఆయుధాలు వంటి ప్రమాదకర వస్తువు లు కలిగి ఉండటం, పరీక్షలకు సంబంధించిన నిషేధిత పత్రాలు తీసుకెళ్లడం నేరమని పోలీసులు హెచ్చరించారు. పరీక్షల సమయంలో కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంట ర్లు తప్పనిసరిగా మూసివేయాలని ఆదేశించారు.విధుల్లో ఉన్న పోలీసులు, సైనిక సిబ్బంది, విద్యాశాఖ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ,అంత్యక్రియల ఊరేగింపులకు ఈ ఆంక్షల నుంచి మినహాయింపు ఉంటుందని తెలిపారు.

# ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం వల్ల విద్యార్థుల్లో సమాజం పట్ల బాధ్యత పెరుగుతుంది



## ఎమ్మెస్ శ్రీనిధి

ములుగు,మార్చి 12 (ప్రజా జ్యోతి) ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం లో పాల్గొనడం వల్ల విద్యార్థులకు సమాజం పట్ల బాధ్యత పెరుగుతుందని, అలాగే బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దబడతారని ఎన్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనిధి పేర్కొన్నారు.గురువారం మండల కేంద్రమైన ములుగు సమీపంలో గల అటవీ కళాశాల మరియు పరిశోధన సంస్థలు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ఓరియంటేషన్ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనిధి ఆధ్వ ర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ విశ్వవిద్యాలయ స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ చిన హాజరై వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు సేవ భావాన్ని అలవర్చుకో వాలని, విద్యతో పాటు సమాజం కోసం తీవ్రంగా పనిచేయాలని,సమాజ అభివృద్ధిలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల పాత్ర గణనీయమైందని అన్నారు.విశ్వవి ద్యాలయం ఎన్ఎస్ఎస్ మరియు ఎన్సిసి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ యొక్క లక్ష్యాలను ఉద్దేశాల గూర్చి వివరించారు.విద్యార్థుల వ్యక్తిగత అభివృద్ధిలో పాత్ర కేందని విద్యార్థులు సమాజం పట్ల బాధ్యత పెరుగుతుందని, బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దబడతారని,అంతేకాకుండా టీం వర్క్ చేయ డం అలవాటు అవుతుందని వివరించారు.ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకొని సుస్థిరమైన పరిష్కారాలను కనిపెట్టాలని కోరారు.

# ఇరుకోడు గ్రామంలో విషాదం

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వంగ రాజేశ్వర్ రెడ్డి

సిద్దిపేట రూరల్, మార్చి 12, (ప్రజాజ్యోతి): సిద్దిపేట రూరల్ మండలం ఇరుకోడు గ్రామానికి చెందిన కుచ్చుల రాజయ్య చిన్న గ్యాస్ సిలిండర్ పేలుడు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి తక్షణమే స్పందించి, గురువారం రాజయ్య నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ వారి దుఃఖంలో భాగస్వామ్యమయ్యారు. అనుకోకుండా చోటుచేసుకున్న ఈ ప్రమాదం ఎంతో బాధాకరమన్నారు.కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఇలాంటి కష్టసమయంలో కుటుంబానికి అవసరమైన సహాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని వంగ రాజేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు.



# చింపాంజీ వేషధారణతో కోతుల నివారణ చర్యలు



### సర్పంచ్ పద్మ ఆంజనేయులు ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం

కొమురవెల్లి, మార్చి 12 (ప్రజా జ్యోతి): కొమురవెల్లి గ్రామంలో కోతుల సమస్య తీవ్రంగా ఉండడంతో వాటి నివారణకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. సర్పంచ్ గొల్లపల్లి పద్మ ఆంజనేయులు ఆధ్వర్యంలో చింపాంజీ వేషధారణలో కోతులను గ్రామం నుండి బయటకు తరిమివేసే కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలో సంచరిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న కోతులను ఈ వినూత్న విధానంతో ఊరి బయటకు తరిమివేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతుగంటి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు గొల్లపల్లి కిష్టయ్య, శ్రీనివాస్, కనకయ్య, గ్రామ ప్రజలు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. కోతుల సమస్య నుంచి ఉపశమనం కలిగించేందుకు చేపట్టిన ఈ చర్యను గ్రామ ప్రజలు అభినందించారు.

## సాంకేతిక పరమైన అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలి




కొండపాక, మార్చి 12(ప్రజాజోతి):- సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఇండస్ట్రియల్ టూర్లు ఎంతో ఉపయోగకరమని కుకునూరుపల్లి సత్తయ్య తెలిపారు. గురువారం పీఎం శ్రీ కుకునూరుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇండస్ట్రియల్ టూర్లో భాగంగా కుకునూరుపల్లి ఐటీఐ కళాశాలను సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులు పరిశ్రమల పని విధానం, యంత్రాల వినియోగం, భద్రతా నియమాలు మరియు భవిష్యత్ ఉద్యోగ అవకాశాల గురించి ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ వెంకటరమణ విద్యార్థులకు పలు అంశాలపై వివరించి, సేఫ్టీ నియమాలను అవగాహన కల్పించారు. అలాగే కళాశాలలో అందిస్తున్న ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, వెల్డర్, మెకానిక్, కంప్యూటర్ ఆపరేటర్, టైలరింగ్ వంటి కోర్సుల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## చౌడాలమ్మ సహిత మల్లన్న స్వామి ప్రతిష్ఠా మహోత్సవాలు



కొండపాక, మార్చి 12 (ప్రజా జ్యోతి):- మండల పరిధిలోని బందారం గ్రామంలో గురువారం నుండి చౌడాలమ్మ మల్లన్న సహిత విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను నిర్వహిస్తున్నారు దేవాలయంలో గురువారం నుండి చౌడాలమ్మ సహిత మల్లన్న స్వామి ప్రతిష్ఠా మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఐదు రోజుల పాటు జరిగే ఈ మహోత్సవాల్లో భాగంగా తొలి రోజు గురువారం నాడు పోచమ్మ బోనాల కార్యక్రమం నిర్వహించారు.రెండవ రోజు శుక్రవారం నాడు గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య ప్రాశనం, అంకురారోపణ, యాగశాల ప్రవేశం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సాయంత్రం నవగ్రహ, యోగినీ, వాస్తు, క్షేత్రపాలక దేవతా ఆవాహనతో పాటు అగ్ని ప్రతిష్ఠ, గణపతి హవనం, జలాధివాసం నిర్వహించబడుతుంది.మూడవ రోజు శనివారం వేదపారాయణం, ఆవాహిత దేవతా పూజలు, వివిధ హవనాలు, మహాస్నపనం నిర్వహించడంతో పాటు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. నాల్గవ రోజు యంత్రప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలు శ్రవణాయుక్త మేష లగ్నంలో నిర్వహించనున్నారు. అనంతరం పూర్ణాహుతి, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ జరగనుంది.చివరి రోజు నాగవేళ్ళి గుడి వద్ద కథా కార్యక్రమం, అగ్ని గుండాలు నిర్వహించనున్నారు. ప్రతి రోజు మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

## దౌలాపూర్ లో మట్టి పరీక్ష నమూనాల సేకరణ

### వ్యవసాయ విస్తరణ అధికారి ఖలీల్



గజ్వేల్ మార్చి 12 (ప్రజా జ్యోతి): జగదేవ్ పూర్ మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా రైతుల యొక్క వ్యవసాయ క్షేత్రంలో మట్టి నమూనాలు సేకరించడం జరిగింది.ఇందులో భాగంగా జగదేవ్ పూర్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ఖలీల్ రైతులకు మట్టి నమూనాల సేకరణ పై అవగాహన కల్పించారు.ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోకల రామచంద్రం, పంచాయతీ కార్యదర్శి సతీష్, నాయకులు చిలుకూరి మధుసూదన్ రెడ్డి, భాగ్యరెడ్డి,మహేందర్ రెడ్డి, వార్డు సభ్యులు జూపల్లి మధు, భాస్కర్ జంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## కొండపోచమ్మ హుండీ

## ఆదాయం రూ.14,19,800 వేలు



గజ్వేల్ మార్చి 12 (ప్రజా జ్యోతి): జగదేవపూర్ మండల పరిధిలోని తీగుల్ నర్సాపూర్ గ్రామంలో ప్రసిద్ధ చెందిన శ్రీ కొండపోచమ్మ అమ్మవారి ఆలయ హుండీ ఆదాయం 64 రోజులకు గాను రూ.14,19,800 వేలు వచ్చినట్లు ఈవో రవికుమార్,సిద్దిపేట జిల్లా డివిజనల్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం శ్రీ కొండపోచమ్మ అమ్మవారు అన్నారు. అమ్మవారి పేరు మీద వచ్చిన ఆదాయం ఆలయ బ్యాంకు ఖాతాలో జమ చేస్తామన్నారు. వచ్చిన ఆదాయం దేవాలయ అభివృద్ధికి, దేవదాయ శాఖ ఆదేశానుసారం వినియోగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రమేష్,సిబ్బంది మహేందర్ రెడ్డి, కనకయ్య,అర్చకులు రమేష్,లక్ష్మణ్,తిరుపతి, ఆలయ మాజీ చైర్మన్ లక్ష్మి నరసింహ రెడ్డి, పోలీస్ సిబ్బంది లింగం, బాలకిషన్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఫార్మర్ రిజిస్ట్రేషన్ ను విస్తృతంగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ కె .హైమావతి



సిద్ధిపేట , మార్చి 12 , (ప్రజాజ్యోతి) : రైతుల నమోదు ప్రక్రియ వేగ వంతం చేయడానికి మరిన్ని కంప్యూటర్ ఆపరేటర్లను వినియోగించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ ను విస్తృతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె .హైమావతి సూచించారు.ఈ -నామ్ 2.0 విధానం అమలుకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సిద్దిపేట, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీలలో అమలులో ఉన్న ఈ -నామ్ విధానం ద్వారా రైతుల వ్యవసాయ ఉత్పత్తులను ఆన్లైన్ ద్వారా కొనుగోలు చేసే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ప్రారంభ దశలో ఈ -నామ్ 2.0 విధానం కొంత కష్టతరంగా అనిపించినప్పటికీ, రాబోయే కాలంలో ఇది మరింత సులభంగా మారుతుందని ట్రేడర్లు ,కమిషన్ ఏజెంట్లకు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి కె. నాగరాజు, సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ , హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీల కార్యదర్శులు, కమిషన్ ఏజెంట్లు, ట్రేడర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక వ్యవసాయ పద్ధతుల తో అధిక దిగుబడి



సిద్ధిపేట రూరల్ , మార్చి 12 . (ప్రజాజ్యోతి) : రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా అధిక దిగుబడికి పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి పర్శరాం రెడ్డి తెలిపారు. నారాయరావుపేటలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డ్రోన్ టెక్నాలజీ వినియోగం, పంటలకు ఎరువులు మరియు పురుగుమందులు పిచికారీ చేసే విధానం గురించి ప్రాయోగికంగా వివరించారు. డ్రోన్ వినియోగంతో ఖర్చు తగ్గడంతో పాటు సమయం ఆదా అవుతుందని తెలిపారు. నానో డి ఏ పి ఎరువు ఉపయోగం, దాని ప్రయోజనాలు ,పంటలకు పోషకాలు త్వరగా అందించే విధానం గురించి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు తమ సందేహాలను అడిగి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి



సిద్ధిపేట అర్బన్ , మార్చి 12 . (ప్రజా జ్యోతి) : గ్రామీణ పేదల జీవనాధా రమైన ఉపాధి హామీ పథకాన్ని బలహీనపర్చేందుకు కేంద్రంలోని మోదీ ప్రభు త్వం ప్రయత్నాలు చేస్తున్నదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ విమర్శించారు.సిద్దిపేట అర్బన్ మండలంలోని తడ్కపల్లి, నాంచారుపల్లి, వెల్కటూరు, ఎల్లుపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకానికి తగిన నిధులు కేటాయించకుండా, పనిదినాలను తగ్గించడం వల్ల కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కూలీలకు సంవత్సరానికి వంద రోజుల ఉపాధి హామీ యథావిధిగా కొనసాగించి, చేసిన పనికి సమయానికి వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా జీ.ఆర్.జీ రామ్ జీ చట్టంలో మార్పులకు వ్యతిరేకంగా కూలీల నుంచి సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో అర్బన్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిక్షపతి, గ్రామ నాయకులు , కూలీలు పాల్గొన్నారు.

## ఉగాది సందర్భంగా కవిసమ్మేళనం

సిద్ధిపేట అర్బన్ , మార్చి 12 . (ప్రజాజ్యోతి) : వెన్నెల సాహితీ సంగమం ఆధ్వర్యంలో పరాభవనామ ఉగాది సందర్భంగా మార్చి 14 శనివారం ఉదయం 10 గంటలకు సిద్దిపేట ప్రెస్ క్లబ్లో ఉగాది కవిసమ్మేళనం నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి, రచయిత కోడంప పవన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరవుతుండగా, తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కొండిమల్లారెడ్డి విశిష్ట అతిథిగా పాల్గొంటారు. ఆత్మీయ అతిథిగా సొప్పదండి విద్యాసాగర్ హాజరుకానున్నారు.కవిసమ్మేళనంలో పాల్గొనే కవులు, కవయిత్రులకు లోకకవి అందెశ్రీ ఉగాది పురస్కారం మరియు జ్ఞాపికలు అందజేయనున్నట్లు వెన్నెల సాహితీ సంగమం అధ్యక్షులు వంగర నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి పర్కపెల్లి యాదగిరి తెలిపారు.

## వార్డు కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ ను సన్మానించిన అయిత సత్యనారాయణ

గజ్వేల్ మార్చి 12 (ప్రజా జ్యోతి): సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 20 వ వార్డ్ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్,గజ్వేల్ ప్రముఖ వ్యాపారవేత్త ఆర్యవైశ్య సీనియర్ నాయకులు కొమురవెల్లి సుధాకర్ ను మర్యాద పూర్వకంగా కలిసి చిరు సన్మానం చేసిన కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 వ వార్డ్ అభివృద్ధి లో, ప్రజల సమస్యల పరిష్కారం లో వారు చూపిస్తున్న నిబద్ధత అభినందనీయమని అత్తిలి శ్రీనివాస్ స్వతంత్ర అభ్యర్థిగా గెలిచినప్పటికీ రాజకీయాలకు అతీతంగా వార్డు ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని మున్సిపాలిటీలో 20వ వార్డును ఆదర్శవంత వార్డుగా తీర్చిదిద్దడం కోసం చేస్తున్న వారి కృషి అభినందనీయమని అన్నారు.వార్డ్ ప్రజలకు కులమతాలకు అతీతంగా అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు.అనంతరం కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో మా మీద నమ్మకంతో ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ 20 వార్డు అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు. కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ అయితే సత్యనారాయణ మాట్లాడుతూ.. అలాగే గజ్వేల్ ప్రముఖ వ్యాపారవేత్త ఆర్యవైశ్య సీనియర్ నాయకులు కొమురవెల్లి సుధాకర్ సామాజిక సేవ కార్యక్రమంలో ముందు వరుసలో ఉంటున్నారు. నాచారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం కోసం కూడా వారు విరాళం అందజేశారు.గజ్వేల్ లో అన్నదాన కార్యక్రమం అనేకమార్లు నిర్వహిస్తూ ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రాలకు విరాళాలు అందజేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.

